
# జాతీయ రహదారిపై రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

**- రోడ్డుపై నిలిచి ఉన్న కంటైనర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం**
**- ముగ్గురి దుర్మరణం**
**- ట్రాఫిక్ సేఫ్టీ మేజర్స్ లేకపోవడంతోనే ప్రమాదం**

బతుకమ్మ, బిచ్కుంద : బుధవారం రాత్రి జాతీయ రహదారి 161పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం జగన్నాథపల్లి శివారులోని హైవేపై బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన నవీన్ (22), జుక్కల్ మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన పోసగంటి వెంకట్ (21),



మంగళి?గణేష్ (19) లు పెద్ద కోడప్గల్ నుండి బిచ్కుంద వైపు బైక్ పై వస్తుండగా జగన్నాథపల్లి శివారులోని 161వ జాతీయ రహదారిపై నిలిచిఉన్న కంటైనర్ ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాధంలో నవీన్, వెంకట్ అక్కడికక్కడే మృతిచెందగా గణేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. **జాతీయ రహదారిపై ట్రాఫిక్ సెఫ్టీ మేజర్స్ లేకనే ప్రమాదం..** జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందడం స్థానికంగా కలకలం రేపింది. హైవే పై కంటైనర్ లారీ టైర్లు పంచర్ కావడంతో దానిని పక్కకు జరిపి మరమ్మత్తులు చేయలేదు. సరికదా వాహనాల ట్రాఫిక్‌ను క్లియర్ చేయ దానికి కుడా ఎలాంటి సేఫ్టీ మేజర్స్ వాడలేదు. దానితో యువకులు అతి వేగంగా బైక్ ను చీకటిలో కంటైనర్‌ను వెనుకనుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. పోలీసులు ట్రాఫిక్ క్లీయరెన్స్ సమయంలో రేడియం గుర్తులు కనిపించేలా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలననే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# మెడల్స్ సాధించడం జిల్లాకే గర్వకారణం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయిలో 24 గోల్డ్ మెడల్స్, 11 సిల్వర్ మెడల్స్, 3బ్రౌన్స్ మెడల్స్ సాధించడం ఇందూర్ జిల్లాకే గర్వకారణం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదోవ ఓపెన్ నేషనల్స్ ఛాంపియన్షిప్ లో మన జిల్లాకు మెడల్స్ సాధించిన ఆమె చూర్ టైక్వాండో



అసోసియేషన్‌కి చెందిన 38 క్రీడాకాలను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లని జాతీయ అంతరాజతీయ స్థాయిలో రాణించిన ఇందూర్ క్రీడాకారులు తెలంగాణలో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. క్రీడాకారులు క్రీడాలతో పాటు విద్యలో కూడా ఉత్తీర్ణత సాధించాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అవరోధించగలుగుతారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహించేల అండగా ఉంటానని త్వరలో మన జిల్లాలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించే క్రీడాకారులను తయారు చేసి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న టైక్వాండో మాస్టార్ ను మనోజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## రోడ్లపై కేజీ వీల్స్‌తో ట్రాక్టర్ నడిపితే జరిమానా



బతుకమ్మ, భిక్కనూరు: భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో రోడ్లపై కేజీ విల్ ఉన్న ట్రాక్టర్లు నడిపితే వీడిసి ఆధ్వర్యంలో జరిమానా విధిస్తామని వీడిసి అధ్యక్షులు సిద్ధరాములు అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మాట్లాడుతూ వీడిసి ఆధ్వర్యంలో ట్రాక్టర్ యాజమానులను పిలిపించి రోడ్లపై కే జీ విల్ ట్రాక్టర్లు నడపవద్దని తీర్మానం చేసి 25 వేల రూపాయలు జరిమాన విధిస్తామన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లకు తాళాలు వేసిన అధికారులు



బతుకమ్మ, బాన్సువాడ : బాన్సువాడ మండలంలో పేదలకు కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్ల వ్యవహారం వివాదాస్పదమైంది. దేశాయిపేటలో ఆరుగురు లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్లను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసు కున్నారు. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధి కారులు తమ గోడు వినకుండా ఇళ్లకు తాళాలు వేయడం అన్యాయమని వాపోతున్నారు. ప్రభుత్వంస్పందించిన్యాయంచేయాలని వేడుకుంటున్నారు.

## గంగపుత్ర సంఘానికి ఎమ్మెల్యే విరాళం



సదాశివనగర్, బతుకమ్మ : సదాశివనగర్ గ్రామ గంగపుత్ర సంఘానికి రూ.లక్షా విరాళాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అందజేశారు. ఎన్నికల సమయంలో గంగపుత్ర సంఘ సభ్యులు తమ ఆర్థిక, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు విన్న మదన్ మోహన్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తానని, సంఘానికి లక్ష రూపాయల సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుతూ విరాళాన్ని గంగపుత్ర సంఘ సభ్యులకు స్వయంగా అందజేశారు. ప్రజలతో చేసిన ప్రతి హామీని గౌరవంగా తీసుకుని, నెరవేర్చడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డ్రగ్స్ నిర్మూలనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**విద్యార్థి సేన డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్**



భీమ్ గల్, బతుకమ్మ: గంజాయి, డ్రగ్స్ కు యువత అలవాటుపడి నిండు జీవితాన్ని నాశనం చేసుకొంటున్నారని అలాంటి డ్రగ్స్, గంజాయిలను పూర్తిగా నిర్మూలించెందుకు గాను ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థి సేన డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్ కోరారు. విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ వంద రోజుల మహోద్యమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో డ్రగ్ ఫ్రీ ర్యాలీని నిర్వహించారు.

## ఏఐయుకేఎస్ సంయుక్త మండల కార్యవర్గం ఎన్నిక



సిరికొండ, బతుకమ్మ : అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కే.ఎస్) సంయుక్త మండల కార్యవర్గాన్ని మండలంలోని రావుట్ల గ్రామ మహా సభలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ ఎన్నికలో అధ్యక్ష,ప్రధానకార్యదర్శులుగా ఎం. లింబాద్రి, రిక్క దామోదర్‌లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బి.పెద్దన్న, వి.భూమాగౌడ్, బి.బాలకిషన్, సహాయ కార్యదర్శులుగా ఎం. మోహన్, ఎస్. గంగమల్లు, ఏ. ఆశీస్, బి. సర్పంచ్ సాయిలు కోశాధికారిగా జి.కిరణ్ లను ఏకగ్రీవంగాఎన్నుకొన్నారు.

## నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో విద్యార్థుల పార్లమెంటరీ ఎన్నికలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: నగరం లోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో బుధవారం విద్యార్థుల పార్లమెంటరీ ఎలక్షన్స్ ఘనంగా ప్రజాస్వామ్య విలువలతో నిర్వహించబడ్డాయి. హెడ్ బాయ్ , హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, ఎకో హెల్త్ కల్చరల్ పదవుల కోసం మొత్తం 14 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. తమ సామర్థ్యాన్ని, నాయకత్వ గుణాలను ప్రదర్శించేందుకు విద్యార్థులు ముందుకు వచ్చారు.

## కామారెడ్డి జిల్లాలో 10మంది ఎస్ఐల బదిలీ

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లాలో 10మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల్లో భాగంగా వీఆర్లో ఉన్న నలుగురికి పోస్టింగ్ ఇచ్చారు. అలాగే ఇద్దరు ఎస్సైలను వీఆర్కు పంపించారు. వీఆర్లో ఉన్న నవీన్ చంద్రను జుక్కల్కు బదిలీ చేశారు. రాఘవేంద్రను నస్రుల్లాబాద్ ఎస్సైగా నియమించారు. అరుణ్ కుమార్ను పెద్ద కొడప్గల్ ఎస్సైగా బదిలీ చేశారు. రాజారాంనకు కామారెడ్డి టౌన్ ఎస్ఐగా పోస్టింగ్ ఇచ్చారు. నస్రుల్లాబాద్ ఎస్సై లావణ్యను రామారెడ్డికి బదిలీ చేశారు. రాజంపేట ఎస్సై పుష్పరాజ్ను సదాశివనగర్ ఎస్సైగా బదిలీ చేశారు. సదాశివనగర్ ఎస్సై రంజిత్ను దేవునిపల్లి పీఎస్కు పంపించారు. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ను దేవునిపల్లి-2 ఎస్సైగా బదిలీ చేశారు. దేవునిపల్లి ఎస్సై రాజు, పెద్ద కొడప్గల్ ఎస్సై మహేందర్ను వీఆర్కు పంపించారు.

## పాఠశాల స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలని వినతి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 1వ డివిజన్ లోని కాలూరు జడ్పీహెచ్ఎస్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేశారని, ఈ కబ్జాల నుంచి స్కూల్ స్థలాన్ని కాపాడాలని పీడీఎస్యూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. సుమారు 20గజాల స్కూల్ స్థలాన్ని కబ్జా చేసి ముస్కె సంతోష్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడని తెలిపారు. వెంటనే ఆ పనులు ఆపివేయించి స్కూల్ స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ను కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నవీన్, వినోద్, సృజన్ పాల్గొన్నారు.

## అథ్లెటిక్ క్రీడాకారులకు బహుమతులు ప్రదానం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 2న నిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో భాగంగా గెలుపొందిన అథ్లెట్స్ కు గురువారం బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం నాగారంలోని రాజారామ్ స్టేడియంలో నిర్వహించినట్లు ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎస్ఓ పవన్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డివైఎస్ఓ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం ఆటలకు అమ్మ వంటి అథ్లెటిక్స్ కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



బతుకమ్మ, పిట్లం : పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అసద్ ఫరూఖ్ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని రాణించాలని ,కళాశాలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ వైస్ చైర్మన్ రాజీనామా చేయాలి

**మార్కెట్ సిబ్బంది నిరసన**



బతుకమ్మ, పిట్లం : పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లా మార్కెట్ కమిటీ సెక్రటరీ పై మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజకీయ అహంకార ధోరణితో ఉద్యోగిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలకు నోటీసులు



బతుకమ్మ, బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాలకు మండల విద్య అధికారి నాగేశ్వర్ రావు గురువారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలకు అనుమతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు.